# భారత్ క్రీడావిశేషాలు

## దేశవాళి టోర్నీలు

-రంజీ ట్రోఫీ-2018 విజేత విదర్భ.

-విదర్భ ఈ ట్రోఫీని గెలవడం ఇదే తొలిసారి.

-సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 ట్రోఫీ విజేత ఢిల్లీ.

-విజయ్ హజారే ట్రోఫీ-2018 విజేత- కర్ణాటక.

-ఇది దేశవాళి అత్యున్నత వన్డే టోర్నీ.

-దేవధర్ ట్రోఫీ-2018 విజేత భారత్ బీ.

-ఇరానీ కప్ విజేత- విదర్భ. ఈ ట్రోఫీని రంజీ చాంపియన్

-గెలుపొందడం ఇది 27వ సారి.

## క్రికెట్

-ప్రపంచ వన్డే క్రికెట్‌లో అత్యధికసార్లు 300 కంటే ఎక్కువ స్కోర్ నమోదుచేసిన జట్టుగా భారత్ నిలిచింది. 300 పైచిలుకు పరుగులు 101 సార్లు చేసి రికార్డు సృష్టించింది. ఆస్ట్రేలియా (99 సార్లు) తర్వాతి స్థానంలో ఉంది.

-ఈ మ్యాచ్‌లో టీమిండియా ఓపెనర్ రోహిత్ శర్మ

208 పరుగుల చేసి నాటౌట్‌గా ఉన్నాడు.

-300 పైచిలుకు పరుగులు చేసి 17 సార్లు విజయం సాధించిన జట్టుగా భారత్ రికార్డు నెలకొల్పింది. భారత్ తర్వాత శ్రీలంక (10 మ్యాచులు), ఆస్ట్రేలియా (9 మ్యాచులు)లు ఉన్నాయి.

-చాంపియన్స్ ట్రోఫీ-2017 రన్నరప్‌గా భారత క్రికెట్ జట్టు నిలిచింది. జూన్ 18న లండన్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్ పాకిస్థాన్ చేతిలో 180 పరుగుల తేడాతో ఓడిపోయింది.

-మహిళల వన్డే క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్ ఉమన్‌గా భారత జట్టు కెప్టెన్ మిథాలీరాజ్ ప్రపంచ రికార్డు సృష్టించారు. మహిళల వన్డే ప్రపంచకప్‌లో భాగంగా జూలై 13న ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో ఆమె ఈ ఘనత సాధించారు. 183 వన్డేలు ఆడిన మిథాలీ 6028 పరుగులు చేశారు. గతంలో ఈ రికార్డు ఇంగ్లండ్‌కు చెందిన చార్లెట్ ఎడ్వర్డ్స్ (5992) పేరుతో ఉన్నది. వన్డేల్లో అత్యధిక వికెట్ల రికార్డు కూడా భారత క్రికెటర్ జులన్ గోస్వామి (189 వికెట్లు) పేరిట ఉన్నది.

-మహిళల ప్రపంచకప్‌లో భారత జట్టు రన్నరప్‌గా నిలిచింది. జూలై 23న లండన్‌లోని లార్డ్స్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 9 పరుగుల తేడాతో భారత్ ఓడిపోయింది. భారత పురుష, మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్స్‌లో రెండుసార్లు జట్టుకు నాయకత్వం వహించిన తొలి కెప్టెన్‌గా మిథాలీ నిలిచింది.

-విదేశాల్లో తొలిసారి టెస్ట్ సిరీస్‌ను భారత్ క్లీన్‌స్వీప్ చేసింది. శ్రీలంకతో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను 3-0తో గెలుపొందింది. దీంతో భారత్‌కు ఇలాంటి విజయాన్ని అందించిన తొలి కెప్టెన్‌గా, ధోనీ తర్వాత విదేశాల్లో అత్యధిక టెస్టు విజయాలు సాధించిన నాయకుడిగా విరాట్ కోహ్లీ నిలిచాడు. ధోనీ 6 టెస్టు విజయాలను సాధించగా, కోహ్లీ 7 మ్యాచుల్లో జట్టును విజయపథంలో నడిపించాడు. గంగూలీ అత్యధికంగా విదేశాల్లో 11 మ్యాచుల్లో విజయాలను సాధించాడు.

-టీ20 క్రికెట్‌లో అత్యధిక ఔట్లలో పాల్పంచుకున్న వికెట్ కీపర్/ఫీల్డర్‌గా మహేంద్రసింగ్ ధోని రికార్డు

సృష్టించాడు. మొత్తం 74 ఔట్లలో ధోని భాగస్వామ్యం ఉంది. దీంతో 72 ఔట్లతో దక్షిణాఫ్రికా క్రికెటర్ డివిలియర్స్ పేరుతో ఉన్న రికార్డు బద్దలైంది.

-అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో అత్యధిక స్టంపింగ్స్ చేసిన క్రికెటర్‌గా మహేంద్రసింగ్ ధోనీ రికార్డు సృష్టించాడు. మొత్తం 100 స్టంపింగ్‌లను పూర్తిచేసి ఈ ఘనత సాధించాడు. ఇప్పటివరకు ఈ రికార్డు శ్రీలంక వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ కుమార సంగక్కర (99 స్టంపింగ్స్) పేరుతో ఉంది.

-డిసెంబర్ 22న ఇండోర్‌లో శ్రీలంకతో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో 35 బంతుల్లోనే సెంచరీ చేసి వేగవంతమైన శతకం చేసిన ఆటగాడిగా రోహిత్ శర్మ రికార్డు సృష్టించాడు. గతంలో ఈ రికార్డు దక్షిణాఫ్రికా ఆటగాడు మిల్లర్ పేరుతో ఉంది. అంతర్జాతీయ టీ20ల్లో రెండు సెంచరీలు చేసిన ఏకైక భారత బ్యాట్స్‌మెన్ రోహిత్‌శర్మ.

-అంతర్జాతీయ టీ20ల్లో 2000 పరుగులు పూర్తిచేసిన మొదటి భారత క్రికెటర్‌గా బ్యాట్స్‌ఉమెన్ మిథాలీ రాజ్ నిలిచారు. జూన్‌లో జరిగిన ఉమెన్స్ టీ

20 ఆసియాకప్‌లో భాగంగా శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో 23 పరుగులు చేయడంతో ఆమె ఈ రికార్డు సృష్టించారు.

-భారత్ తరఫున అతిపిన్న వయస్సులో టీ20ల్లో ప్రవేశించిన ఆటగాడిగా వాషింగ్టన్ సుందర్ (18 ఏండ్ల 80 రోజులు) రికార్డు సృష్టించాడు. డిసెంబర్ 26న ముంబైలో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో సుందర్ మొదటి మ్యాచ్ ఆడాడు.

-ఒక టెస్ట్‌మ్యాచ్‌లో అత్యధిక క్యాచ్‌లు అందుకున్న భారత వికెట్ కీపర్‌గా వృద్ధిమాన్ సాహా రికార్డు సృష్టించాడు. జనవరి 8న కేప్‌టౌన్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్టులో మొత్తం 10 క్యాచ్‌లు అందుకున్నాడు. ప్రపంచ క్రికెట్‌లో ఒకే మ్యాచ్‌లో అత్యధికంగా 11 క్యాచ్‌లు అందుకున్నవారు రసెల్ (ఇంగ్లండ్), డివిలియర్స్ (దక్షిణాఫ్రికా).

-భారత్ తరఫున 100వ వన్డే ఆడుతూ సెంచరీ నమోదు చేసిన తొలి క్రికెటర్‌గా శిఖర్ ధావన్ రికార్డు సృష్టించాడు. ఫిబ్రవరి 10న జోహానెస్‌బర్గ్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన నాలుగో వన్డేలో ఈ ఫీట్

నమోదుచేశాడు.

-ఐసీసీ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా గారీఫీల్డ్ సోబర్స్ ట్రోఫీని భారత కెప్టెన్ విరాట్ కోహ్లీ అందుకున్నాడు.

-అంధుల క్రికెట్ ప్రపంచకప్‌ను భారత్ సొంతం చేసుకుంది. జనవరి 20న షార్జాలో జరిగిన ఫైనల్లో పాకిస్థాన్‌పై విజయం సాధించింది.

-అండర్-19 క్రికెట్ ప్రపంచకప్‌ను భారత్ గెలుపొందింది. ఫిబ్రవరి 3న న్యూజిలాండ్‌లోని మౌంట్ మౌంగానుయ్‌లో జరిగిన ఫైనల్‌లో ఆస్ట్రేలియాపై విజయం సాధించింది. దీంతో ఈ కప్‌ను అత్యధికంగా నాలుగుసార్లు (2000-మహ్మద్ కైఫ్, 2008- కోహ్లీ, 2012- ఉన్ముక్త్ చంద్, 2018-పృథ్వీ షా) నెగ్గిన జట్టుగా నిలిచింది.

-టీ 20ల్లో ఒకే మ్యాచ్‌లో ఐదు వికెట్లు తీసిన తొలి భారత ఫాస్ట్ బౌలర్‌గా పేసర్ భువనేశ్వర్ కుమార్ నిలిచాడు. ఫిబ్రవరి 18న దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టీ 20 మ్యాచ్‌లో ఆయన ఈ ఫీట్ సాధించాడు. మూడు ఫార్మాట్లలోనూ ఈ ఘనత సాధించిన తొలి భారత బౌలర్ భువీయే.

-దక్షిణాఫ్రికాలో అదే జట్టుపై వన్డే, టీ 20 సిరీస్‌లు గెలిచిన తొలి జట్టుగా టీమిండియా రికార్డు సృష్టించింది. 5-1తో వన్డే సిరీస్‌ను, 2-1తో టీ 20 సిరీస్‌ను భారత్ గెలుపొందింది.

-ఐపీఎల్-11 విజేతగా చెన్నై సూపర్‌కింగ్స్ నిలిచింది. మే 27న ముంబైలో జరిగిన ఫైనల్‌లో సన్‌రైజర్స్‌హైదరాబాద్‌పై విజయం సాధించింది.

-భారత టెస్టు క్రికెట్ చరిత్రలో లంచ్ విరామంలోపే సెంచరీ చేసిన తొలి బ్యాట్స్‌మెన్‌గా శిఖర్ ధావన్ రికార్డు సృష్టించాడు. జూన్ 14న ఆఫ్ఘనిస్థాన్ టెస్టుమ్యాచ్ అరంగేట్ర మ్యాచ్‌లో ధావన్ ఈ ఫీట్ సాధించాడు.

**వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక స్కోర్ నమోదుచేసిన జట్టు ఇంగ్లండ్.**

**జూన్ 19న నాటింగ్‌హామ్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన మూడో**

**వన్డేలో ఇంగ్లండ్ 481 పరుగులు చేసింది.**

## టెన్నిస్

-భారత టెన్నిస్ క్రీడాకారుడు రోహన్ బోపన్న ఫ్రెంచ్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్‌ను దక్కించుకున్నాడు. ఫ్రెంచ్ ఓపెన్-2017లో భాగంగా గాబ్రియెలా డబ్రోస్కి (కెనడా)తో కలిసి ఈ టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. ఇదే ఆయనకు మొదటి గ్రాండ్‌స్లామ్ టైటిల్. ఈ టోర్నీలో పురుషుల ఓపెన్‌ను రఫెల్ నాదల్, మహిళల టైటిల్‌ను జెలేనా ఓత్సపెంకో గెలుపొందారు.

-కజకిస్థాన్‌లోని అస్తానాలో జరిగిన ప్రెసిడెంట్స్ కప్ ఏటీపీ చాలెంజర్ టెన్నిస్ టోర్నీలో భారత క్రీడాకారుడు విష్ణువర్ధన్ డబుల్స్ టైటిల్ సొంతం చేసుకున్నాడు.

-జిమ్నాస్టిక్స్ ప్రపంచకప్‌లో వ్యక్తిగత పతకం సాధించిన తొలి భారత జిమ్నాస్ట్‌గా బుడ్డా అరుణారెడ్డి రికార్డు సృష్టించింది. ఫిబ్రవరి 24న మెల్‌బోర్న్‌లో జరిగిన ప్రపంచకప్ మహిళల వాల్ట్ ఈవెంట్‌లో కాంస్యం సాధించింది.

## కామన్వెల్త్ క్రీడలు

-21వ కామన్వెల్త్ క్రీడలు ఆస్ట్రేలియాలోని గోల్డ్‌కోస్ట్‌లో ఏప్రిల్ 4 నుంచి 15 వరకు జరిగాయి. భారత్ మొత్తం 66 పతకాలతో మూడో స్థానంలో నిలిచింది. ఇందులో 26 స్వర్ణాలు, 20 రజతాలు, 20 కాంస్యాలు ఉన్నాయి.

-పతకాల జాబితాలో ఆస్ట్రేలియా (198) మొదటి స్థానంలో ఉండగా, ఇంగ్లండ్ (136) రెండో స్థానంలో నిలిచింది.

-వెయిట్ లిఫ్టర్ గురురాజా భారత్‌కు తొలి పతకాన్ని, మీరాబాయి చాను మొదటి బంగారు పతకాన్ని అందించారు. గురురాజా 56 కేజీ విభాగంలో రజతం సొంతం చేసుకోగా, మీరాబాయి 48 కేజీల విభాగంలో స్వర్ణం గెలుపొందారు.

-కామన్‌వెల్త్ గేమ్స్ చరిత్రలో బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత్ మొదటిసారిగా స్వర్ణం సాధించింది.

-కామన్‌వెల్త్‌లో జావెలిన్‌త్రోలో స్వర్ణం నెగ్గిన తొలి భారతీయుడు నీరజ్ చోప్రా, టేబుల్ టెన్నిస్‌లో సింగిల్స్ విజేతగా నిలిచిన తొలి భారత క్రీడాకారిణి

మనిక బత్రా, అతిపిన్నవయస్సులో స్వర్ణం గెలిచిన వాడిగా హర్యానాకు చెందిన అనీష్ బాన్‌వాల్ (15 ఏండ్లు, పురుషుల 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్) చరిత్ర సృష్టించారు.

-ఈ క్రీడల్లో పాల్గొన్న భారత బృందానికి స్టార్ షట్లర్ పీవీ సింధు (ప్రారంభ వేడుకలు), మేరీ కోమ్ (మార్చ్‌ఫాస్ట్) నాయకత్వం (పతాకధారి)వహించారు.

-భారత్‌కు వచ్చిన పతకాల్లో.... షూటింగ్ 16 (7 స్వర్ణాలు), రెజ్లింగ్‌లో 12 (5 స్వర్ణాలు), వెయిట్ లిఫ్టింగ్‌లో 9 (5 స్వర్ణాలు), బాక్సింగ్‌లో 9, టేబుల్ టెన్నిస్‌లో 8, బ్యాడ్మింటన్‌లో 6, అథ్లెటిక్స్‌లో 3, స్క్వాష్‌లో 2, పవర్ లిఫ్టింగ్‌లో 1 పతకం వచ్చాయి.

-2022లో జరగనున్న 22వ కామన్‌వెల్త్ గేమ్స్‌కు బర్మింగ్‌హామ్ ఆతిథ్యమివ్వనుంది. ఈ క్రీడలను మొదట దక్షిణాఫ్రికాలోని డర్బన్‌లో నిర్వహించాలనుకున్నారు.